క్లుప్తంగా

నేడు మంత్రి పొన్నం పర్యటన

హుస్నాబాద్: ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా అర్బన్ డే సందర్భంగా పట్టణంలో మంగళవారం నిర్వహించనున్న వివిధ కార్యక్రమాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపల్ భవనం నుంచి గాంధీచౌరస్తా వరకు జరిగే ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీలోను, మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారని తెలిపారు. అలాగే నాగారంరోడ్‌లో మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకటేశ్వర్లు విగ్రహాన్ని మంత్రి పొన్నం ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు.

పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్

• ఎమ్మెల్సీ యాదవరెడ్డి



చెక్కు అందజేస్తున్న యాదవ రెడ్డి

దుబ్బాకటౌన్: పేదలకు సీఎం సహాయనిధి వరంగా మారిందని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి అన్నారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండల పరిధిలోని టెంకంపేటకు చెందిన తిరుపతి కోటేశ్‌కు రూ.38 వేలు, పెద్దోళ్ల రమేష్‌కు రూ.19,500ల చెక్కులు అందజేశామన్నారు. టెంకంపేట మాజీ సర్పంచ్ తిరుపతి నర్సింహులు, బీఆర్‌ఎస్ నేత బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పశు పోషణలో జాగ్రత్తలు

మిరుదొడ్డి(దుబ్బాక): పశుపోషణలో తగు జాగ్రత్తలు పాటించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ మౌనిక రైతులకు సూచించారు. మండల పరిధిలోని ధర్మారంలో పశు గణనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పశు గర్భస్థ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గొర్రెలు, మేకలకు సకాలంలో టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ అబ్దుల్ సత్తార్, గోపాల మిత్రలు లక్ష్మణ్, పరశురాములు, రైతులు చంద్రయ్య, బాల్‌రెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలో వేలం పాటలు

కొమురవెల్లి(సిద్దిపేట): మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో పలు అంశాలకు సంబంధించి నాలుగో తేదీన బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి హరిప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మల్లికార్జున స్వామి ఆలయం సమీపంలో వాహనాల పార్కింగ్, సులభ్ కాంప్లెక్స్ నిర్వహణ, తైబజార్ నిర్వహణ కోసం వేలం పాటలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొన దలచినవారు పార్కింగ్ కోసం రూ.50 వేలు, సులభ్ కాంప్లెక్స్, తైబజార్ నిర్వహణ కోసం రూ.30వేలు ముందుగానే డిపాజిట్ చెల్లించాలని చెప్పారు. టెండర్ దక్కించుకున్నవారు పాటలోయాభై శాతం డబ్బు వెంటనే చెల్లించాలని తెలిపారు.

వీల్‌చైర్ అందజేత

సిద్దిపేటకమాన్: దివ్యాంగుల ఉపయోగార్థం జిల్లా న్యాయసేవాధికార సంస్థకు హైదరాబాద్ కేరింగ్ హాండ్స్ ట్రస్ట్ ప్రతినిధులు సోమవారం వీల్ చైర్ అందించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయిరమాదేవి వారిని అభినందించారు. తమ సంస్థ నుంచి అవసరమైన వారికి సహాయ సహకారాలు అందిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో న్యాయమూర్తి స్వాతిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా పాదుకా పూజలు

మిరుదొడ్డి(దుబ్బాక): మండల పరిధిలోని ఆరెపల్లి శివారులో వెలసిన సదానందాశ్రమంలో సోమవారం మాస పూజా కార్యక్రమంలో భాగంగా పాదుకా పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకాలు, పుష్పార్చనలు చేశారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మంగళ హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు ఆశ్రమ శిష్య బృందం సభ్యులు తీర్థ ప్రసాద, అన్నదానం చేశారు. ఆశ్రమ అర్చకులు విశాల రాజ పున్నయ్య శర్మ, రమేష్ శర్మ, ప్రణీత్ భరద్వాజ శర్మ, శిష్య బృందం సభ్యులు శివకుమార్, అంజిరెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు అవగాహన

చేర్యాల(సిద్దిపేట): స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలింగ్ బూత్‌ల ముసాయిదా తయారు చేయడం, 7, 8వ తేదీల్లో నిర్వహించనున్న గ్రామస్థాయి సీఎం కప్ నిర్వహణ, అలాగే 10, 11, 12వ తేదీల్లో నిర్వహించనున్న మండల స్థాయి ఆటల పోటీల నిర్వహణపై ఎంపీడీఓ మహబూబ్ అలీ అవగాహన కల్పించారు. ఎంఈఓ రచ్చ కిష్టయ్య, ఏపీఓ మంజుల, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ మహబూబ్‌అలీ

‘ఆరుతడి’తో ఆదాయం

ఒకప్పుడు పత్తి పంటను రైతులు ఏడాది పంటగా భావించేవారు. వర్షాకాలంలో సాగు చేస్తే ఎండాకాలం సమయానికి పంట చేతికి అందేది. అయితే బీటీ రకం పత్తి విత్తనాలు అందుబాటులోకి రావడంతో ఇప్పుడు ఆరు నెలలకే పంట చేతికి అందుతోంది. దీంతో పత్తి పంటను తీశాక రైతులు ఆరుతడి పంటలకు శ్రీకారం చుడుతున్నారు.



పంటలో పత్తి ఏరివేత తర్వాత ఇలా..



మొక్కజొన్న సాగుకు సన్నద్ధం

- పత్తి తీశాక ఆరుతడి పంటలపై మొగ్గు
- బీటీ రకం విత్తనాలతోరెండుసార్లు దిగుబడి
- సమయాన్ని సద్వినియోగం చేసుకుంటున్న రైతులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): జిల్లాలో ఈ సారి 1.08లక్షల ఎకరాల్లో రైతులు పత్తి సాగుచేశారు. జగదేవ్‌పూర్ మండలంలో ఎక్కువగా నల్లరేగడి భూములు ఉండటం వల్ల అక్కడి రైతులు పత్తి సాగుకే మొగ్గుచూపుతారు. ఈ సారి మండలంలోని 15వేల ఎకరాల్లో పత్తి సాగైంది. ప్రస్తుతం పత్తి తీసే పనులు జోరుగా సాగుతున్నాయి. కూలీల కొరత మూలంగా పత్తి తీసే పనులు ఆలస్యం అవుతున్నాయని రైతులు చెప్తున్నారు.

ఆరుతడి పంటలవైపు మొగ్గు

అప్పట్లో లోకల్ పత్తి విత్తనాలు సాగు చేయడం ఏడాది పట్టేది. ఇప్పుడు ఆరు నెలలకే చేతికి అందుతోంది. దీంతో రైతులు పత్తికట్టెను తీసివేశాక ఆ సమయాన్ని ఆరుతడి పంటల సాగుతో వినియోగించుకుంటున్నారు. నీటి వసతి ఉన్న రైతులు మొక్కజొన్న, కూరగాయల పంటలను సాగుచేయగా, నీటి వసతిలేని రైతులు వర్షాధార పంటలైన సెనగ, ధనియాలు ఇతర పంటలు వేసుకొని లాభాలు పొందుతున్నారు. కొంతమంది రైతులు డ్రిప్ సౌకర్యంతో కూడా సాగుచేస్తున్నారు.

మొక్కజొన్న సాగు చేసిన..



వానాకాలంలో ఎకరం భూమిలో పత్తిసాగు చేసిన. రెండు సార్లు ఏరగానే పత్తి లూటీ పోయింది. పత్తి కట్టెను తీశాక బావి సౌకర్యం ఉండడంతో మొక్కజొన్న సాగుచేసిన.

– నర్సింహులు, రైతు, తిగుల్

ఆరుతడి పంటలు వేసుకోవాలి



పత్తి పంట తీసేసిన తర్వాత ఆరుతడి పంటలను సాగు చేసుకొంటే లాభదాయకంగా ఉంటుంది. మండలంలోని చాలా మంది రైతులు పత్తి తీసిన అనంతరం కట్టెను తీసేసి మొక్కజొన్న, ఇతర పంటలను సాగుచేసే పనుల్లో ఉన్నారు. పత్తి తీశాక ఏ పంటా సాగుచేయని రైతులు భూమిలోనే కలియదున్నితే మేలు జరుగుతుంది.

– వసంతరావు, ఏఓ, జగదేవ్‌పూర్

సీఎంకు కాంగ్రెస్ నేతల ఘనస్వాగతం

ములుగు(గజ్వేల్): మండలంలోని బండతిమ్మాపూర్‌శివారులో నూతనంగా నిర్మించిన కోకాకోలా బేవరేజస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రారంభోత్సవానికి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి హెలిప్యాడ్ వద్ద కాంగ్రెస్ నేతలు సోమవారం ఘన స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ నేత నీలం మధు, పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు, దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, నాయకులు మహిపాల్‌రెడ్డి, లక్ష్మణ్, వెంకట్‌రాంరెడ్డి, బాను ప్రకాశ్‌రావు, లక్ష్మణ్ తదితరులు సీఎంకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ బి.అనురాధ, సిద్దిపేట, మెదక్ జిల్లాల కలెక్టర్‌లు ఎం.మనుచౌదరి, రాహుల్ రాజ్‌లు సీఎం రేవంత్‌రెడ్డిని కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఐజీపీ యస్.చంద్రశేఖర్‌రెడ్డి, పోలీస్ కమిషనర్ బి.అనురాధల ఆధ్వర్యంలో అదనపు డీసీపీలు రామచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు పురుషోత్తంరెడ్డి బందోబస్తు నిర్వహించారు.



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సీఎంకు స్వాగతం పలుకుతున్న హరికృష్ణ

నిధులు కేటాయించండి..

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట)/జగదేవ్‌పూర్(గజ్వేల్): సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని సీఎంను కోరినట్లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హరికృష్ణ తెలిపారు. నిధులు కేటాయించడానికి సీఎం సానుకూలంగా స్పందించారని చెప్పారు.

పాముకాటుతో ఆవు మృతి

కోహెడరూరల్(హుస్నాబాద్): పాము కాటుతో పాడిఆవు మృతి చెందిన ఘటన మండలంలోని కాచపూర్‌లో సోమవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతు రాచకొండ లక్ష్మీకాంతారావు రోజూలాగానే తన ఆవును పొలంవద్ద కట్టేశాడు. మధ్యాహ్నం వెళ్లి చూడగా ఆవు మృతి చెంది ఉండటం గమనించాడు. పాము కాటు వల్లే మృతి చెందిందని గుర్తించాడు. దాని విలువ సుమారు రూ.80వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని విలపించారు.

మందుబాబులకు జరిమానా

సిద్దిపేటకమాన్: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వాహనదారులకు సిద్దిపేట కోర్టు జరిమానా విధించింది. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని పలు చోట్ల సిబ్బందితో కలిసి వారం రోజుల క్రితం నిర్వహించిన వాహన తనిఖీల్లో 18మంది పట్టుబడ్డారు. వారిని కోర్టులో హాజరుపర్చగా విచారణ జరిపిన న్యాయమూర్తి సోమవారం వారికి రూ.25వేల జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు.

కాంగ్రెస్ తీరుతో గురుకుల వ్యవస్థ నిర్వీర్యం

ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకా గురుకుల విద్యా వ్యవస్థ నిర్వీర్యమై పోయిందని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం టీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకులతో కలిసి గజ్వేల్‌లోని మైనార్టీ, కేజీబీవీ, ఎంజేపీ గురుకులాలను సందర్శించారు. వసతుల తీరును పరిశీలించి విద్యార్థుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులాల్లో ఉడికీ ఉడకని అన్నం పెడుతున్నారని వాపోయారు. స్నానానికి నీళ్లు సరిపోవడం లేదని, బెడ్‌షీట్లు ఇవ్వలేదని, షూస్, యూనిఫామ్స్, కాస్మెటిక్ చార్జీలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇప్పటి వరకు రాష్ట్రంలోని గురుకులాల్లో 600మంది ఫుడ్ పాయిజన్ బారిన పడ్డారని వాపోయారు. ప్రభుత్వ వైఖరిలో మార్పు రాకపోతే సహించబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, టీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరశురాములు, నాయకులు పర్వతాలు, కమలాకర్, కుమార్, నవాజ్ మీరా, రమేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డిపో మేనేజర్‌పై చర్యలకు డిమాండ్

అక్కన్నపేట(హుస్నాబాద్): తండాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం వినతిపత్రం ఇచ్చేందుకు ప్రయత్నించగా చులకనగా వ్యవహరించిన హుస్నాబాద్ డిపో మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ గిరిజన మోర్చా నాయకులు నూనావత్ మోహన్‌నాయక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

నాణ్యమైన భోజనం అందించడానికి చర్యలు



గార్డెన్‌ను పరిశీలిస్తున్న ఎంఈఓ అంజాగౌడ్

మిరుదొడ్డి(దుబ్బాక)/దుబ్బాకటౌన్: ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఎంఈఓ అంజాగౌడ్ తెలిపారు. అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం ప్రాథమిక పాఠశాలను సోమవారం ఆయన సందర్శించారు. పాఠశాల ఆవరణలోని కిచెన్ గార్డెన్, మధ్యాహ్న భోజనం, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భోజనంలో నాణ్యత, శుభ్రత పాటించాలని ఉపాధ్యాయులకు, కార్మికులకు సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు యాదయ్య, వెంకట్‌రాజం, నాగమణి తదితరులు పాల్గొన్నారు.దుబ్బాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎంఈఓ జోగు ప్రభుదాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించక పోయినా, ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోయినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎంబీబీఎస్ సీటు సాధించిన మయూక

దుబ్బాకరూరల్: మండలంలోని చీకోడ్ గ్రామానికి చెందిన పెద్దమాతరి బాబు, లత దంపతుల కుమార్తె మయూక ఇటీవల ఎంబీబీఎస్ సీటు సాధించింది. దళిత కులానికి చెందిన ఆ విద్యార్థినిని దళిత సంఘాల నాయకులు, గ్రామస్తులు సోమవారం అభినందించారు.



అభినందిస్తున్న నాయకులు



2కే రన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకిలో ప్రధాన సమస్యగా మారిన వరద, మురుగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి డ్రైనేజీ నిర్మిస్తామని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు. సోమవారం ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతియేటా వర్షాకాలంలో ఏర్పడుతున్న ఈ సమస్యకు సవ్యంగాలేని కాలువ నిర్మాణమే అన్నారు. దానిని సవరించి వరదనీరు చెరువులోకి వెళ్లేలా పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అందుకు రూ.90లక్షల నిధులు మంజూరు చేయిస్తామని చెప్పారు. ఆయన వెంట ప్రత్యేక అధికారి వరదారెడ్డి, పీఆర్ ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ ప్రవీణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ, నాయకులు నర్సయ్య, శ్రీనివాస్‌గౌడ్, పోచయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

2కేరన్.. ప్రారంభం

ప్రజా పాలన ఉత్సవాలలో భాగంగా బెజ్జంకి శివారులోని ఎల్లంపల్లెలో గల మోడల్ స్కూల్‌లో నిర్వహించిన 2కే రన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం కేజీబీ పాఠశాలలో రూ.24లక్షలతో నిర్మించనున్న డార్మిటరీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎంఈఓ మహతి లక్ష్మి, ప్రిన్సిపాళ్లు శ్వేత, సంగీత, పీడీ కనుకారెడ్డి తదిరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం



అక్కన్నపేట(హుస్నాబాద్): విజేతలతో ఉపాధ్యాయులు



విద్యార్థిని అభినందిస్తున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, ఎంఈఓ తదితరులు

ఎంఈఓ రంగనాయక్

అక్కన్నపేట(హుస్నాబాద్)/హుస్నాబాద్‌రూరల్/చేర్యాల(సిద్దిపేట)/తొగుట(దుబ్బాక)/కోహెడ(హుస్నాబాద్): జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలల్లో గణితశాస్త్ర ఫోరం విభాగం ఆధ్వర్యంలో సోమవారం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మండల విద్యాధికారులు పాల్గొన్నారు. పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అక్కన్నపేట మండలంలోని మల్లంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ గుగులోతు రంగనాయక్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తే భవిష్యత్‌లో అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. ఉపాధ్యాయులు రాజుపాల్‌రెడ్డి, చంద్రారెడ్డి, సంపత్, రవీందర్, రమేశ్, సతీష్ చందా మురళి, వెంకన్న, శ్రీనివాస్, పంతులు నాయక్, లింగయ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు. హుస్నాబాద్‌రూరల్ మండలం పొట్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి బహుమతులు అందజేశారు. ఎంఈఓ బండారి మనీల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చేర్యాల మండల పరిధిలోని ముస్త్యాల మోడల్ స్కూల్ విద్యార్థులు రాహుల్, వైష్ణవి, నందిని ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జినుగు భిక్షం, వైస్ ప్రిన్సిపాల్ నరేందర్‌రెడ్డి తెలిపారు. చైతన్య, ఉమాదేవి, వేణుప్రసాద్ పాల్గొన్నారు. తొగుట ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంలు రవీందర్‌రెడ్డి, ఉపేందర్, ఉపాధ్యాయులు నాగిరెడ్డి, వేణుమాధవ్, కనకరాములు, హనుమారెడ్డి, భిక్షపతి, శివయ్య, భాస్కర్‌రెడ్డి, పర్వేజ్, లావణ్య, సీఆర్పీ వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు. కోహెడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జి ఎంఈఓ పద్మయ్య విజేతలకు బహుమతులు అందజేశారు. వేణుగోపాల్, బాలయ్య, మహ్మద్, రమాదేవి, విజయలక్ష్మి, ఐలయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రాజు, కరీమొద్దీన్, చంద్రశేఖర్, గీత, మౌనిక తదితరులు పాల్గొన్నారు. మిరుదొడ్డి తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఎంఈఓ ప్రవీణ్ బాబు విజేతలకు బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం రాజలింగం, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అర్చన ప్రియదర్శిని, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ స్వర్ణలత పాల్గొన్నారు. నారాయణరావుపేట మండలం జక్కాపూర్ పాఠశాలలో ప్రిన్సిపాల్ షౌకత్‌అలీ పాల్గొని విజేతలు, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు మల్లమల్లారెడ్డి, తిరుపతిని అభినందించారు.

ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు



చేర్యాల(సిద్దిపేట): పారిశుద్ధ్య పనుల్లో స్వరూపరాణి తదితరులు

చేర్యాల(సిద్దిపేట)/కొమురవెల్లి(సిద్దిపేట)/దుబ్బాకటౌన్: పట్టణ కేంద్రంలో ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో చైర్ పర్సన్ అంకుగారి స్వరూపరాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, కౌన్సిలర్లు సోమవారం ప్రధాన రహదారి, చెరువు కట్ట ప్రాంతంలో చెత్తాచెదారాన్ని తొలగించారు. కౌన్సిలర్లు నరేందర్, సతీష్, కమిషనర్ నాగేందర్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా దేవాదాయశాఖ ఆదేశానుసారం కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో అధికారులు, అర్చకులు ప్రజా పాలన సంబురాలు నిర్వహించారు. నిర్మాణం చేపడుతున్న 100 వసతి గదులలో ఒక గది నిర్మాణానికి హైదరాబాద్‌కు చెందిన దాత మోహన్‌కుమార్ యాదవ్ రూ.15లక్షలు ఇవ్వనున్నట్లు అధికారులకు తెలిపారు. దుబ్బాకలో ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రమేశ్ కుమార్ సోమవారం తెలిపారు. మంగళవారం ఉదయం 9 నుంచి 10వరకు మున్సిపల్ కార్యాలయం నుంచి విద్యార్థులతో విజయోత్సవ ర్యాలీ, అనంతరం చెత్తను తొలగించడం, కార్యాలయం ఎదుట ముగ్గులపోటీ, మధ్యాహ్నం 12గంటలకు మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

సంక్షిప్త వార్తలు

◆ 14, 15న యూఎస్‌ఎఫ్‌ఐ జాతీయ మహాసభలు

సిద్దిపేటఎడ్యుకేషన్: భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్(యూఎస్‌ఎఫ్‌ఐ) జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సిద్దిపేట అధ్యక్ష కార్యదర్శులు రవి, మధు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సోమవారం మహాసభల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 14, 15వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో మాకినేని బసవ పున్నయ్య విజ్ఞానకేంద్రంలో మహాసభలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో హేమంత్, ప్రకాశ్, నరేష్, ప్రసాద్, జీవన్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

◆ ‘సింహగర్జన’తో కనువిప్పు

మిరుదొడ్డి(దుబ్బాక): హైదబాద్‌లో నిర్వహించిన మాల సింహగర్జనతోనైనా ఎస్సీ వర్గీకరణకు ప్రయత్నిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కావాలని జాతీయ మాల మహానాడు జిల్లా కో కన్వీనర్ ధార స్వామి అన్నారు. సోమవారం మిరుదొడ్డిలో ఆయన మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసమే వర్గీకరణ పేరిట ఆరాట పడుతున్న కొన్ని రాజకీయ శక్తులకు మాలలు గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లయ్య, చంద్రం, పరశురాములు, ప్రభాకర్, కుమార్, అంజి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

◆ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్



హుస్నాబాద్: జిల్లా ఆర్యవైశ్య సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా స్థానిక చందా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఆయనను ఆర్యవైశ్య కులస్తులు సన్మానించారు. ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి ఆహర్నిశలు కృషి చేస్తానని శ్రీనివాస్ తెలిపారు.

◆ ‘మోడల్’ నిర్మాణానికి స్థల పరిశీలన

తొగుట(దుబ్బాక): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించే ఇందిరమ్మ ఇళ్ల మోడల్ భవన నిర్మాణానికి ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీకాంత్ మండల కేంద్రంలో సోమవారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ మోడల్ నమూనా ఇంటిని నిర్మించిన తర్వాత నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు.

◆ పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాలి

గజ్వేల్‌రూరల్: గ్రామాల్లో ప్రతినెలా చివరి రోజున పౌరహక్కుల దినోత్సవం నిర్వహించేలా చూడాలని డీబీఎఫ్ నాయకులు సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్‌శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు మాట్లాడుతూ పున్నయ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం ప్రతినెలా పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాలన్నారు.

◆ కబడ్డీ పోటీలో ప్రథమ స్థానం



సిద్దిపేటజోన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం ప్రజా విజయోత్సవాలలో భాగంగా మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు కబడ్డీ పోటీలో ప్రథమ స్థానం, వాలీబాల్ పోటీలో ద్వితీయ స్థానం సాధించారు. వారిని వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. హెచ్‌ఎం విజయ్ కుమార్, ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి, వెంకట్ రమణ, రాజ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

◆ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి

మద్దూరు(హుస్నాబాద్): అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని మాజీ జెడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డి అన్నారు. సోమవారం దూల్మిట్ట మండల కేంద్రంలో పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కొండల్ రెడ్డి కండువాకప్పి పార్టీలో ఆహ్వానించారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, నాయకులు సాగర్, వెంకటేష్, యాదగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

◆ నాణ్యమైన భోజనం అందించాలి

నర్సాపూర్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి సిబ్బందికి సూచించారు. ఆదివారం రాత్రి అల్లూరి సీతారామరాజు గిరిజన బాలుర పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా..? అని అడిగి తెలుసుకున్నారు. వసతులు సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలన్నారు.